




# మనం

## రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

శుక్రవారం | 24 | నవంబర్ | 2023 | పేజీలు : 7




# అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి

## ముఖ్యమంత్రి కేసీఆర్

**బాలాపూర్ బ్యూరో, నవంబర్ 23 (మనం న్యూస్) :** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు యువత భవిష్యత్తుకు తెలంగాణాలో గ్యారెంటీ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గులాబీ పార్టీ సృష్టికర్త, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నవంబర్ 30వ తేదీ రానున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ ఆర్ సి ఐ రోడ్డు పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. సబితా ఇంద్రారెడ్డి ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిధిగా కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మహేశ్వరం ఎమ్మెల్యే మంత్రి సబితా ఇంద్రారెడ్డి గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి లాంటి ఎమ్మెల్యేను ఇప్పటివరకూ తాను చూడలేదని, సబితకు మంత్రి అనే గర్వం లేదనీ, ఒక సామాన్య కార్యకర్తలా పనిచేస్తుందని, ఆమెకు భూదేవికి ఉన్నంత ఓపిక ఉందని తెలుపుతూ, ముఖ్యంగా ఈ ప్రాంతంలో గత ప్రభుత్వాలు చెరువులను కబ్జాలు చేసిన తప్పిదాల వల్లే ఈరోజు కాలనీ, బస్తీలు ముప్పును గురవుతున్నాయని, వాటిని రూ 1000 కోట్ల నిధులతో దశలవారీగా పరిష్కరిస్తూ, ఇక్కడి ప్రజలు గతంలో అనుభవించిన నీటి బాధలను రూ. 670 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా తొలగిస్తూ, ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్న ఘనత సబితా ఇంద్రారెడ్డి కె చెందుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే సంకల్పం మేరకు అహర్నిశలు శ్రమిస్తుందని ఆమెపై ప్రశంసల జల్లు కురిపించారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు నియోజకవర్గం లోనే ఉంటూ అన్ని వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి ఇక్కడి సమస్యల గురించి తెలుసుకొంటూ తన పరిధిలోని వాటిని పరిష్కరిస్తూ మిగతా అభివృద్ధి పనులపై తనతో చర్చించి వాటికీ కావలసిన నిధులను మంజూరు చేసే వరకు పట్టు వదలని అన్నారు. ఈమె పట్టుదలతోనే ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలో ఒక లా కాలేజ్, కందుకూరులో ఒక మెడికల్ కాలేజ్ మంజూరు దానికి – మిగతా 2లో..



## బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



3

## అభివృద్ధికి ఆదర్శంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ



2

- అభివృద్దే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపునకు నాంది పలుకుతుంది

## తెలంగాణలో కుటుంబ నేపథ్యం లేని పాలన ఆవశ్యకం



2

# తెలంగాణలో కుటుంబ నేపథ్యం లేని పాలన ఆవశ్యకం

- ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- తెలంగాణ ప్రజలను దగా చేసిన కేసీఆర్
- సుధీర్‌రెడ్డి, మధుయాష్కి ఇద్దరూ సామ రంగారెడ్డికి ద్రోహం చేసినవారే
- పార్టీలకతీతంగా ఓట్లు వేసి సామ రంగారెడ్డిని గెలిపించాలి




ఆత్మ బంధువులారా.. ఆశీర్వదించండి : సామ రంగారెడ్డి

**ఎల్బీనగర్ నవంబర్ 23 (మనం న్యూస్) :** అవినీతిరహిత పాలన కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం, మార్పు కోసం అందరికీ అందుబాటులో ఉండే బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించడానికి ఎల్బీనగర్ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బుధవారం రాత్రి వనస్థలిపురంలో నిర్వహించిన కమ్మ వారి ఆత్మీయ సమ్మేళనానికి ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డితో కలసి దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇప్పుడు ఆ సంగతి మరచిపోయి తమ కుటుంబం ఆస్తులను పెంచుకోవడంపైనే దృష్టి సారించారన్నారు. తమ జేబులు నింపుకోవడానికి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రాజెక్టులు నిర్మిస్తూ తెలంగాణ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. మిగులు బడ్జెట్తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ కుటుంబానికి దక్కుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను అప్పుల కుప్పలుగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలు ఇద్దరూ తెర వెనక స్నేహితులే అన్నారు. తెలంగాణలోని సర్పంచ్లు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి రావడానికి కేసీఆర్ కారణమన్నారు. నియామకాల విషయంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగింది తప్ప, రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికీ న్యాయం జరగలేదన్నారు. పేపర్ లీకేజిల్లో సాక్షాత్తు ప్రభుత్వ పెద్దల హస్తం ఉండడం దారుణమన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన కేసీఆర్ కుటుంబంపై నిరుద్యోగులు భగభగమండుతున్నారని, నిరుద్యోగుల ఆగ్రహ జ్వాలలు ఓట్ల రూపంలో బయట పడతాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, చేయని యెడల తల నరుక్కుంటాను అని అన్న కేసీఆర్ మాటల రికార్డింగ్ తన దగ్గర ఇప్పటికీ ఉందన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితబంధు వంటి మాయలతో కేసీఆర్ యావత్ దళిత సమాజాన్ని దగా చేశాడన్నారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఇస్తున్న హామీలన్నీ ఆచరణకు సాధ్యం కావన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు కావనే విషయం కర్ణాటకను చూస్తే అర్థమవుతుందన్నారు. కుటుంబ నేపథ్యం లేని పాలన, దేశ భద్రత కోసం దృఢమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానిదన్నారు. సమాజమే దేవాలయం, పేదలే దేవుళ్లు అన్న స్వర్గీయ ఎన్టీఆర్ నినాదానికి, సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్ అనే బీజేపీ నినాదానికి భావసారూప్యత ఉందన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీకి, బీజేపీకి భావసారూప్యత ఉందని రెండు పార్టీలు కూడా పేదల గురించి ఆలోచించేవనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కుటుంబ నేపథ్యం లేని పాలన రావాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతికి పాల్పడే వారికి, అందుబాటులో ఉండని వారికి కాకుండా నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే సామ రంగారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎల్బీనగర్ కమ్మ ఆత్మబంధువుల ఆడపడుచుగా అభ్యర్థిస్తున్నానని, ఎల్బీనగర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ అభిమానులందరూ తన అభ్యర్థనను మన్నించాలని పురందేశ్వరి కోరారు.

సామ రంగారెడ్డి మాట్లాడుతూ... తనకు ప్రజల కొరకు పని చేయడం తప్ప, పదవుల కోసం లాబీయింగ్ చేయడం రాదన్నారు. తాను ఏనాడూ పదవుల కోసం పార్టీ మారలేదన్నారు. తనను ప్రజలు కలవడం కంటే, తాను ప్రజలను కలవడానికే ఎక్కువ ఇష్టపడతానన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ పెద్దల నిర్ణయాన్ని శిరసా వహించి పని చేశానన్నారు. తనకు అన్యాయం జరిగినా ఎన్నడూ, ఎవ్వరినీ విమర్శించలేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న స్వార్థ రాజకీయాలను గమనించి, ఎలాంటి పదవి లేకున్నా గత 16 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్న తనకు ఈ సారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తన రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుంచి, ఈ ప్రయాణంలో తాను ఎదుర్కొన్న ఒడిదుడుకులు, తనకు జరిగిన వెన్నుపోటు మోసాల గురించి యావత్ కమ్మ ఆత్మ బంధువులందరికీ తెలుసునన్నారు. సామాజిక సేవతో పాటు రాజకీ యాల్లో కూడా చురుకైన ఎల్బీనగర్లోని కమ్మ ఆత్మ బంధువులందరూ తనను ఆశీర్వదించాలని సామ రంగారెడ్డి కోరారు.

### సుధీర్‌రెడ్డి, మధుయాష్కిలు ఇద్దరూ తోడు దొంగలే : నూతి శ్రీనివాస్

చంద్రబాబునాయుడు తనకు రాజకీయ భిక్ష పెట్టారని చెప్పే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చంద్రబాబునాయుడుకు చెప్పి అధికార పార్టీలో చేరాడా లేక ఆయన నమ్మకాన్ని వమ్ము చేసి కేసీఆర్ పంచన చేరాడా అని వనస్థలిపురం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్ ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు తనకు రాజకీయ భిక్ష పెట్టాడని చెప్పే సుధీర్‌రెడ్డి, ఆయనకు వెన్నుపోటు పొడిచి కేసీఆర్ పార్టీలో చేరాననే విషయం ఎక్కడా చెప్పడం లేదన్నారు. 2018లో ప్రజాకూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డికి ఎల్బీనగర్ నుంచి పోటీ చేసే అవకాశం వస్తే, ఆయనకు మోసం చేసిన ఘనత ప్రస్తుతం ఎల్బీనగర్ నుంచి పోటీలో ఉన్న సుధీర్‌రెడ్డి, మధుయాస్కిది అన్నారు. తన లాబీయింగ్తో సామ రంగారెడ్డిని ఇబ్రహీంపట్నంకు తానే పంపించానని సుధీర్‌రెడ్డి ఎన్నోసార్లు చెప్పాడన్నారు. పొత్తు ధర్మాన్ని, పార్టీ ధర్మాన్ని మరచి ఇబ్రహీంపట్నంలో సామ రంగారెడ్డికి వ్యతిరేకంగా మరో వ్యక్తిని పోటీ చేయించిన ఘనత మధు యాస్కిదన్నారు. ఇప్పుడు ఎల్బీనగర్ బరిలో ఉన్న సుధీర్‌రెడ్డి, మాధుయాస్కి ఇద్దరూ సామ రంగారెడ్డికి ద్రోహం చేసినవారేనని, ఇద్దరూ తోడు దొంగలేనన్నారు. అలాంటి వారిని నమ్మకుండా ఎలాంటి పదవి లేకున్నా గత 16 సంలుగా ప్రజాసేవలో ఉన్న సామ రంగారెడ్డికి పార్టీలకు అతీగంగా ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎల్బీనగర్లోని కమ్మ ఆత్మబంధువులందరికీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ బీజేపీ ఎన్నికల ఇన్చార్జి, కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు, మల్లు స్వరాజ్యం కూతురు పాతూరి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)



అనుసంధానం 500 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, ఎయిర్ పోర్టు నుండి తుక్కుగూడ, కందుకూరు వరకు రూ. 6600 కోట్లతో మెట్రో రైలు మార్గం మంజూరు, తుక్కుగూడ పరిధిలో 52 పరిశ్రమల ఏర్పాటు, దింతో పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని, ముఖ్యంగా త్వరలోనే ఏర్పాటు కానున్న ఫ్యాక్స్ కాన్ సంస్థతో ఒక లక్ష ఉద్యోగాలు వస్తాయన్నారు, పహాడీషరీఫ్ పరిధిలో ఐటీ హబ్ ఏర్పాటు, మైనారిటీ విద్యార్థులకు పాఠశాల, కళాశాల ఏర్పాటు, సంవత్సరానికి రూ. 12వేల కోట్లు మైనార్టీలకు ఖర్చు చేస్తున్నాం. ఇలా సవ్యంగా చేస్తున బీఆర్ఎస్ ఐదేళ్ల పాలనలో తెలంగాణ సుభిక్షంగా ఉంది, హైదరాబాద్ లో ఎలాంటి మత ఘర్షణలు, కర్ఫ్యూ లేదు, బిఆర్ఎస్ పార్టీకి హిందు ముస్లింలు రెండు కళ్ల లాంటి వారని, అందరి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నాం. ప్రజలు అందరూ ప్రశాంతంగా సంతోషంగా ఉన్నారు. ఇలాంటి బీఆర్ఎస్ పరిపాలన, కష్టపడే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇలాగే కొనసాగాలంటే ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డా. రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, యువనేత పటోళ్ల కార్తీక్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతలు, జల్‌పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వేల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కీ నాకు సోదరుడితో సమానం

**ఎల్బీనగర్, నవంబర్ 23 (మనం న్యూస్) :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో వనస్థలిపురంలో కాంగ్రెస్ విజయభేరి యాత్ర జన సభకు హాజరైన సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ పార్టీ ఫిరాయించిన 12 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వద్దు.. మధుయాష్కీ నాకు సోదరుడితో సమానం.. ఆయన్ను ఎల్బీనగర్ లో 30వేల మెజారిటీతో గెలిపించండి. మూసీని ప్రక్షాళన చేసే బాధ్యత కాంగ్రెస్ ది ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ ది. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధు అన్న ప్రత్యేక పాత్ర పోషిస్తారు. నన్ను ఆదరించి ఎంపీగా గెలిపించినట్లే మధు అన్నను గెలిపించండి.. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలను అమలు చేసేదాంట్లో మధుయాష్కీ సంతకం ఉండబోతోంది. ఎల్బీనగర్ లో నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలను సుధీర్ రెడ్డి నట్టేట ముంచిండు.. అభివృద్ధి ముసుగులో అమ్ముడు పోయిండని ఘాటు విమర్శలు చేశారు.



## అభివృద్ధికి ఆదర్శంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 23 (మనం న్యూస్) :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించగా,గల్లీ గల్లీలో వేలాది ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గ ఆటో యూనియన్ మంచిరెడ్డికి మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి ప్రసంగిస్తూ రోడ్డు వెడల్పులో భాగంగా 24.5 కోట్లతో ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి, పోల్కంపల్లి మీదుగా అనాజ్ పురం వరకు ,32 కోట్ల రాయపోల్ నుండి దండుమైలారం వరకు,14 కోట్లతో ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి మంచాల వరకు రోడ్లు వేయించడం జరిగిందన్నారు.గత 10 ఏండ్ల కాలంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, నియోజవర్గం రూపురేఖలే మార్చేశామని తెలిపారు.



సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకు గా ఉండి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ముఖ్యంగా మహిళ ఆడపడుచులకు అభివృద్ధి చెందే విధంగా ఈ మేనిఫెస్టోలో మరిన్ని పథకాలు చేర్చారన్నారు. ప్రజలందరూ బాగుపడీ, అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్వాల వెంకటరెడ్డి,మడుపు వేణుగోపాల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి కౌన్సిలరల్స్ పి.శంకరయ్య నల్లబోలు మమతా శ్రీనివాస్ రెడ్డి, భర్తకి జగన్, మంద సుధాకర్, నీలం శ్వేత బాలు, జెర్కొని బాలరాజు, మోహన్ నాయక్, కసరమోని పద్మ నాయకులు జెర్కొని రాజు, కొండ్రు ప్రవీణ్, భాస్కర్ బిఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.


సైదయ్య సేటు మీ ఓటు కమలం గుర్తుకే


వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విజయభేరి యాత్ర జన సభకు హాజరైన జన సమూహం


రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపుకై మైలార్దేవపల్లి డివిజన్ ప్రగతి నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు మైలార్దేవ్ పల్లి డివిజన్ బీజేవైఎం ప్రెసిడెంట్ గోదా పాండు యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

– రాజేంద్రనగర్, నవంబర్ 23 (మనం న్యూస్)


మహేశ్వరం నియోజకవర్గము బడంగ్ పేట మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్ లో విద్యా శాఖ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్కేపురం డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు, యువ నాయకులు శ్యామ్ సుందర్ గుప్త.

– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 23 (మనం న్యూస్)

# బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఉప్పల్, నవంబర్ 23 (మనం న్యూస్) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని మల్లాపూర్ చౌరస్తా ఈసీఐఎల్ చౌరస్తాలో బారాస ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రోడ్ షోలో మున్సిపల్ శాఖ ఐటి మంత్రివర్యులు కేటీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే భేతీ సుభాష్ రెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇంఛార్జి టిఎస్ఈడబ్ల్యుఐడి సి ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని మల్లాపూర్ చౌరస్తా ఈసీఐఎల్ చౌరస్తాలో బారాస ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రోడ్ షోలో మున్సిపల్ శాఖ ఐటి మంత్రివర్యులు కేటీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే భేతీ సుభాష్ రెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇంఛార్జి టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గౌరవ కేటీఆర్ మాట్లాడుతూ రూ.400/– లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 3000, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య భీమా, రూ.5 లక్షల కుటుంబ భీమా లాంటి పథకాలు అందరికీ అందుతాయని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పై ఉన్నాయని భారీగా కదిలి వచ్చిన మీ అందరినీ చూస్తుంటే తేలిపోయిందని, ఎన్నికలు కాకముందే లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమైందని అన్నారు. ఇతర పార్టీల అబద్ధపు మాటలు నమ్మొద్దని రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వైపే మీరంతా అడుగులు వేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని కోరారు.

ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసిన భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పార్టీని ఆదరించి మూడోసారి అధికారం కట్టబెట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. ఇక మీద తెల్ల రేషన్ కార్డు కలిగి భూమిలేని నిరుపేదలకు 5 లక్షల ఉచిత భీమా, సన్న బియ్యం అందిస్తామన్నారు. మైనారిటీల సంక్షేమం కొరకు గడిచిన పదేళ్ళలో 12 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడిరచేందుకు అందరూ ఒక్కటి అయ్యారని, ఎన్నికల సమయంలో ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని అభివృద్ధి సంక్షేమాన్ని కోరే బిఆర్ఎస్ పార్టీని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డిసెంబర్ మూడో తారీకు తర్వాత నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని బరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంబీసి ఛైర్మన్ తాడురి శ్రీనివాస్, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లురీ అంజయ్య పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

- **రాగిడి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, నవంబర్ 23 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమానికి భరోసా ఏర్పడిందని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో, హబ్సిగూడ డివిజన్, నవరంగ్ గూడ (పుకట్ నగర్) కు చెందిన 150 మంది మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో రాగిడి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో సౌభాగ్యలక్ష్మి పథకాన్ని చేర్చిందని, అర్హులైన మహిళలకు ప్రతి నెలా రూ.3వేల జీవన భృతిని అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ వ్యాప్తంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు పెద్దపీట వేసిన కేసీఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి. చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, కాలేరు జై నవీన్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కైసర్, రాజ్యలక్ష్మి, కదీర్, అబ్బు, యూసఫ్, శంకర్, మోసిన్, షానుర్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం

- **బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం**



**ఉప్పల్, నవంబర్ 23 (మనం న్యూస్) :** ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ కార్పొరేటర్ జెరి పోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో వేంకటేశ్వర నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఉద్యమ బాటలో నడిచి రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ దేశం లోనే నెం.1 రాష్ట్రంగా నిలబెడుతూ, రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకా లకు అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ గారిని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజక వర్గంలో బిఅర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, మున్నూరుకాపు సంఘం వారు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. తమకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బొదాసు లక్ష్మీ నారాయణ, బొదాసు రవి, సంఘం అధ్యక్ష కార్యదర్శులు రౌతు బాబు రావు, ఆకుల శ్రీనివాస్, కోశాధికారి జంగిలి యాదగిరి, సభ్యులు భానురి సత్తయ్య, ఔషెట్టి నర్సింహా, కొంతం శ్రీనివాస్, సిద్ది అశోక్, మొలక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన నాయకత్వం ఉంటేనే మేలు

• సామ సుందర్ రెడ్డి



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 23 (మనం న్యూస్):** సమర్ధవంతమైన నాయకత్వం ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని యాకత్ పురా బీఆర్ ఎస్ అసెంబ్లీ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బాలాజీ నగర్ కాలనీ, గౌలిపురా డివిజన్ లలో ప్రచారం చేశారు. ప్రచారంలో ఆయనకు అడుగడుగునా జననీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా సామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి కేసీఆర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. కల్లిబొల్లి మాటలు, ఆచరణ సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్ష అన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి గా ఉండడం మన అదృష్టమన్నారు. కారు గుర్తుకు తమ ఓటేసి గెలిపించాలని కోరుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెట్టు భాస్కర్ రెడ్డి ,కార్తీక్, రాము, శివ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లయన్ సురేష్ కుమార్ మండా జన్మదిన వేడుకలు



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 23(మనం న్యూస్) :**ప్రముఖ వ్యాపార వేత్త,లయన్ సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లయన్ బొజ్జ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు కమలా నగర్ అసోసియేషన్ సభ్యులు, మరియు సంఘసేవకులు పలువురు వక్తలు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ కట్టంగూర్ హరీష్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, ఇన్నా రెడ్డి కేసరి నరసింహా రెడ్డి,కార్పొరేటర్ శిరీష సోమశేఖర రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, లయన్ ఏ వి ఆర్ దత్తు, నాగన్న, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ కుమార్ యాదవ్, రవికుమార్ యాదవ్, ఎం ఎన్ చారి, బూడిద జనార్ధన్, కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, సంఘసేవ కులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కోట్లు కేటాయించింది

• కుత్బుల్లాపూర్‌లో బిజెపి ఎంపీ రవి కిషన్ ప్రచారం

• బీసీ ఆత్మగౌరవ సభలో పాల్గొన్న ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్





**కుత్బుల్లాపూర్,నవంబర్23(మనం న్యూస్) :**తెలంగాణ అభివృద్ధికి బిజెపి కోట్లు కోట్లు కేటాయించిందని సినీ నటుడు, గోరఖ్ పూర్ ఎంపీ రవి కిషన్ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఎంపీ రవి కిషన్ కుత్బుల్లాపూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి, చింతల్ డివిజన్ లోని వివేకానంద నగర్, శ్రీనివాస్ నగర్, వల్లభాయ్ పటేల్ నగర్ లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రవి కిషన్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కోట్లు కేటాయించిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే నిజంగా బంగారు తెలంగాణగా మారుస్తుమని అన్నారు. శ్రీశైలం గౌడ్ అభివృద్ధికి పాటు పడే వ్యక్తి అని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సురారంలోని రాంలీలా మైదానంలో... బిజెపి ఓబీసీ మోర్చాఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ... కెసిఆర్ కి ఓటేస్తే కెసిఆర్ కుంటుంబ సభ్యులు మాత్రమే ముఖ్యమంత్రి అవుతారని, బిజెపికి ఓటు వేస్తే ఒక బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడని అన్నారు. నరేంద్ర మోడీ ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా నిలబడిన కూన శ్రీశైలం గౌడ్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, నయా నైజం కేసీఆర్.. నిరంకుశ పాలనకు ముగింపు పలకాలంటే, 30వ తారీఖు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### 100 పడక గదుల ఆసుపత్రి ఏర్పాటు చేస్తా: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో వంద పడక గదుల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని ఎన్నికల ప్రచారంలో భాగంగా కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బస్తీ దవాఖానల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని అని అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# సకల సమస్యలు సాకారం బిఎస్పీతోనే సాధ్యం

• బిఎస్పీ అభ్యర్థి గువ్వల సాయిరామ కృష్ణ ముదిరాజ్

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 23 (మనం న్యూస్):** సకల సమస్యలు సాకారం కావాలంటే బిఎస్పీ తోనే సాధ్యమని ఎల్బి నగర్ నియోజకవర్గం బిఎస్పీ అభ్యర్థి గువ్వల సాయిరామకృష్ణ ముదిరాజ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్ట, సుధీర్ కుమార్ కాలనీ, అంబేద్కర్ బస్తీ, బంజారా కాలనీ, ముదిరాజ్ బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఘనంగా మంగళ హారతులతో తిలకం దిద్ది స్వాగతం పలికారు. కార్యకర్తలు ఏనుగు గుర్తుకు ఓటేయాలని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 60గజాల ఇంటి స్థలం ఇప్పిస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతో పాటు ప్రతి అంగన్వాడీ కేంద్రం ను అప్ గ్రేడ్ చేసి బేబీ కేర్ సెంటర్ లను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి డివిజన్ లో ఐదు గ్రంథాలయాలతో పాటు రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న తరుణంలో ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ సమస్య ఉన్న ప్రతి డివిజన్ లో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక సమస్య నివారణకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్,సంపత్,రవి, సాయి



తదితరులు పాల్గొన్నారు.

## కమలం గుర్తుకు ఓటేద్దాం, సామ రంగారెడ్డినే గెలిపిద్దాం



**ఎల్బీనగర్ నవంబర్ 23 (మనం న్యూస్):** ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో శ్రీనిధి కాలనీ, హనుమాన్ నగర్ కాలనీ, ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారు గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి శ్రీ సామ రంగారెడ్డి గారిని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి కాలనీవాసులు రవీందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, గోపి, వెనుధర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సుందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, హనుమాన్ నగర్ కాలనీవాసులు కరుణాకర్ రెడ్డి, హరికృష్ణ, పుల్లారెడ్డి, మట్టపల్లి, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, చీర గణేష్, తాల ప్రమోద్ గౌడ్, కోయిల కొండ సందీప్, కోయిలకొండ సాయి, వినయ్, మహేష్ గౌడ్, రాము గౌడ్, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, శ్రీనిధి కాలనీ ట్రెజరర్ రామకృష్ణ గుప్తా(రాము),వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో భాగంగా జక్కల శ్రీశైలం యాదవ్



**ఎల్ బీ నగర్ నవంబర్23 (మనంన్యూస్):** ఎల్ బీ నగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో భారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కి మద్దతుగా గడ్డిఅన్నారం డివిజన్ తిరుమల నగర్, సిండికేట్ బ్యాంకు కాలనీ, సాయిబాబా కాలనీ, లలోఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు జక్కల శ్రీశైలం యాదవ్, బబ్బురీ ఆనంద్ గౌడ్,బాలా గౌడ్, బాలసుంధరం, పడిదం కృష్ణ రెడ్డి, ఐలేని నరసింహారావు, రవీందర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, యదా శంకర్,విక్కీ గౌడ్,కృష్ణ,మోతే నాగరాజు, సంపత్, శివరాం, ప్రకాష్, మల్లేష్,వెంకటేష్, శ్రీకాంత్,రమేష్, మల్లిక, శైలజ, విజయలక్ష్మి, అరుంధతి,వాని, లక్ష్మి, నాగమణి, పద్మ, హసీనా, ఉమ, నిరంజన్ బీ,రజిత, వరలక్ష్మి, స్వప్న, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ భారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్.బి.నగర్ నవంబర్23 (మనంన్యూస్):** లింగోజిగూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శాతవాహన కాలనీ,కాకతీయ కాలనీ,బ్యాంక్ కాలనీ,ప్రగతి నగర్,నవోదయ కాలనీ,ఎస్.బి.హెచ్.వెంచర్ 12 వారి సీనియర్ సిటీజన్ల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి,శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్ల మద్దతు సుధీర్ రెడ్డి కి తప్పకుండా ఉంటుంది అని గుర్తు చేశారు.గతంలో చిన్నపాటి వర్షానికి కాలనీలు జలమయం కావడం జరిగేది అని తెలిపారు.మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని ఎమ్మెల్యే కి ఇట్టి పరిస్థితులు వివరించగా ఎమ్మెల్యే స్పందించి బాక్స్ డ్రైన్స్ మంజూరు చేయడం జరిగింది. దానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే కొన్నికొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా పరిష్కారం చేయాలని కోరారు.దానిలో బాగంగా నూతన బి.టీ.సీ.సీ.రోడ్లు,పాత డ్రైనేజీ స్థానంలో నూతన డ్రైన్స్ నిర్మించాలని కోరారు.మెట్రో స్టేషన్ వద్ద వాహనాల పార్కింగ్ కోసం శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఇప్పటికే సీ.సీ.కెమెరాలు దాదాపు అమర్చడం జరిగింది అని తెలిపారు.మరో 10 సీ.సీ.కెమెరాలు ఎర్పాటు చేస్తే పూర్తి స్థాయిలో సీ.సీ. కెమెరాలు ఎర్పాటు చేసినట్టు ఉంటుంది అని తెలిపారు.అలాగే ఇట్టి కాలనీలోకి రావడానికి యూటర్న్ ఎర్పాటు చేయాలని కోరారు.చిన్నపిల్లలు ఆడుకోవడానికి నూతన పరికరాలు అమార్చాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా మీ అందరికీ ధన్యవాదాలు.దాదాపు ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే ఇట్టి బాక్స్ డ్రైన్స్ విషయంలో ప్రతిపక్షలు అనవసర రాద్ధాంతం చేసిన వాటిని పట్టించుకోకుండా ముందుకు ఒక అడుగువేసి బాక్స్ డ్రైన్స్ పనులు విజయవంతంగా నిర్మించడం జరిగింది అని తెలిపారు.ఇప్పుడు ఎంత పెద్ద వర్షం వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరదనీరు సాఫీగా ప్రవహిస్తోంది అని తెలిపారు. నియోజకవర్గ అబివృద్దే తన లక్ష్యం అని తెలిపారు.ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తనకు తెలుసు అని తెలిపారు.ఇప్పుడు కొత్తగా వచ్చేవారి నాయకుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు.వారికి ఏ గల్లీ ఎక్కడ ఉందో తెలియదు అని అన్నారు.కావున నియోజకవర్గ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి కోసం బాటలు వేయాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,సీనియర్ నాయకులు మేక రాజశేఖర్ రెడ్డి,చిత్తలూరి వెంకటేశ్వర్లు,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధు సాగర్,మాజీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తిలక్ రావు,రాకేశ్ టాగుర్,వెంకట్ రెడ్డి, ఆశిష్ కాలనీ వాసులు గోపాల్ రెడ్డి,కృష్ణ రెడ్డి,సంజీవ రావు,సతీష్ కుమార్, జయరాం, మోహన్ రెడ్డి, శ్రీనివాస్,పెద్ది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 23 (మనం న్యూస్):** ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఎల్ఎఫ్ బలపరిచిన వర్కర్స్ పార్టీ అభ్యర్థి రాయ బండి పాండురంగం ఓటర్లను ఆకర్షిస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేసి వేయించాలని ఓటర్లను కోరారు. గురువారం రోజున నియోజకవర్గంలో నందనవనం,ˊ హానుమాన్ నగర్, శ్రీరామ్నగర్, శక్తి నగర్, గుంటి జంగయ్య నగర్ కాలనీ, పిట్టల బస్తి, చింతలకుంట,తదితర కాలనీలో ప్రచారం సాగింది ఈరోజు విశ్వ కర్మ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ వడ్ల సుదర్శన్ చారి గారు మరియు వీరభద్ర చారి గారు నందనవనం ప్రచార భాగంలో వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి రాయబండి పాండురంగం ని శాలువాతోసన్మానించి, మిమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో అసెంబ్లీకి పంపించే బాధ్యత మన జాతికి ఉందని, మీకు మేము సహాయ సహకారాలు అందిస్తామని వాళ్ళు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పాండురంగొ మాట్లాడుతూ 90 శాతం ఉన్న పేదలు, ఇంకా నిరుపేదలుగా మారారని, తెలంగాణ 9 సంవత్సరాల కాలంలో అభివృద్ధి,సంక్షేమం, శూన్యమన్నారు. ఈ ప్రచార భాగంలో వృత్తిదారులు అన్ని రకాల కార్మికులు రోజువారి పని చేసుకుంటే కూడా పూట గడవడం లేదని మేము ఎట్టి పరిస్థితుల్లో అగ్రకుల పార్టీలు అయినా బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్లకు ఓటు వేయమని, మేము ముఖ్యంగా కార్మికుల కర్షకుల పార్టీ పేదల పార్టీ వర్కర్స్ పార్టీ కత్తెర గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో పాండురంగ చారిని గెలిపిస్తామని వారు చెప్పారు.ఈ ప్రచార భాగంలో కొప్పు యాదయ్య, ఎస్వి రాములు, మల్లోజు శేఖరా చారి,అల్వాల శ్రీనివాస్ గౌడ్,మట్టోజ్ స్వామి,, రాజు చారి,శోభారాణి, అనురాధ, సంతోష, లక్ష్మి, అనసూయ, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

## నేడే వినాయక కన్వెన్షన్ ప్రారంభం

- సుందరంగా ముస్తాబైన ఫంక్షన్ హాల్
- ప్రత్యేక హోమాలు, పూజలు




**వికారాబాద్ నవంబర్ 23 (మనం ప్రతినిధి):** తాండూరు పట్టణంలోని పాతకుంట ఆదర్శ నగర్ లో నిర్మించిన వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముస్తాబైంది. తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ ఆధ్వర్యంలో నేడే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేశారు. కన్వెన్షన్ ప్రారంభం సందర్భంగా ఫంక్షన్ హాల్లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించనున్నారు. తాండూరులో ఎక్కడా లేని విధంగా ఈ ఫంక్షన్హాల్ను నిర్మించినట్లు విఠల్ నాయక్ తెలిపారు. సుమారు 3 ఎకరాల స్థలంలో ఫంక్షన్ హాల్, ఒక ఎకరా స్థలం లో పార్కు నిర్మించినట్లు చెప్పారు. అధునాతన హంగులతో, అన్ని వస్తులతో పూర్తి స్థాయి ఎసి హాల్ లతో సుందరంగా తీర్చిదిదద్దినట్లు చెప్పారు. కన్వెన్షన్ ప్రారంభోత్సవం సందర్భంగా గనుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలతో పాటు రాజకీయ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో రెండు పడకల ఇళ్లు నిర్మించారు

- ఏపి బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి



**మహేశ్వరం నవంబర్ 23 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కే పురంలో నియోజకవర్గం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పూరందేశ్వరి ముఖ్య అతిథిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ దళితుడుని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కెసిఆర్ మాట తప్పారని అని అన్నారు. దళితబంధు పథకంలో అవినీతి జరుగుతోందని స్వయంగా కెసిఆర్ ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు అనేది అవసరం అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారాయన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఇక్కడ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ మాట తప్పారు. టీఎస్పీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, అదే కార్యాలయం ద్వారా పేపర్ లీక్ అవడంతో అభ్యర్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు అని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ , పిట్ట ఉపేందర్ రెడ్డి, రాములు యాదవ్, వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరు ఆశీర్వదించాలి

- తాండూరును నెంబర్ వన్గా మారుస్తా
- యువత కోసం పారిశ్రామిక హబ్ తెస్తాం
- బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలి
- కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి
- అట్టహాసంగా కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





**వికారాబాద్ నవంబరు 23 (మనం ప్రతినిధి) :** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అందరు ఆశీర్వదించాలని ఆ పార్టీ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలో కురుమ, యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో యాదవ, కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో తిష్టవేసిన ప్రమాదకర శక్తులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. జరుగుతున్న ఆరాచకానికి, వచ్చే సంక్షేమానికి జరుగుతున్న యుద్ధం అని అన్నారు. గత ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తే ఎవరికి లాభం జరిగిందో ఆలోచించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని తరిమి కొట్టాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేస్తానని అన్నారు .తాండూరును అభివృద్ధిలో, సంక్షేమంలో నెంబర్ వన్ గా నిలిచేలా కృషి చేస్తానని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక హబ్బు తెస్తామన్నారు. ఎన్నికల్లో అందరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. మరోవైపు కురుమ, యాదవ సంఘం సమ్మేళనానికి తాండూరు పట్టణం, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల నుంచి సభ్యులు, జనాలు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ నిండింది.ఈ సమ్మేళనంలో యాలాల మండలం అగ్గనూర్, తాండూరు మండలం మైసమ్మ తాండా, పెద్దేముల్ మండలం ఆత్కూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామ చేసి మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనీయర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్. లైబ్రరీ మాజీ చైర్మన్ మురళీ కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మండలాల సభ్యులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే సౌభాగ్య లక్ష్మి పథకం

- ప్రతి మహిళకు 3000 పెన్షన్ ఇస్తాం
- 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**బషీరాబాద్ నవంబర్ 23 (మనం న్యూస్):** బషీరాబాద్ మండలం లో గురువారం రోజు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం భాగంగా మాసన్ పల్లి, గోట్టిగా కాలన్, గొట్టిగా ఖుర్దు, బద్లాపూర్, బద్లాపూర్ తాండ, కాశీంపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 57 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన ఇస్తున్నాం, ఎరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దక్కిందని అన్నారు, మహిళలకు షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి కెసిఆర్ కిట్టు ఇతర పథకాలు అందిస్తున్నామని , కర్ణాటకలో ఒక శాతం పెన్షన్ కూడా ప్రజలకు ఇవ్వడం లేదు, దేశంలోనే సంక్షేమ పథకాలుకు పెద్దపీట వేసిన ఘనత తెలంగాణదే రైతులకు మనం నాణ్యమైన ఉచిత విద్యుత్తును 24 గంటలు ఇస్తూ ఉంటే కాంగ్రెస్ కర్ణాటకలో ఐదు గంటలు మాత్రమే ఇస్తుంది అన్నారు  తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే 16,000 రైతులకు రైతుబంధు ఇస్తాం మరియు కాంగ్రెస్ అభ్యర్థి మన ఊరు మన ప్రాంతానికి చెందిన వాడు కాదు  ఇంటోడు ఇంటోడే బయటివాడు బయటివాడు కాబట్టి మీ బషీరాబాద్ బిడ్డను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామి రెడ్డి మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి మాణిక్ రెడ్డి మునీందర్ రెడ్డి హరి సుధన్ రెడ్డి సుధాకర్ రెడ్డి సర్పంచ్ సాబీర్, కాలీద్, సొసైటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్ గెలుపునకు బీసీ సంఘాలు మద్దతు

**ఎల్బీనగర్ నవంబర్ 23 (మనం న్యూస్) :**టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కి గౌడ్ కి మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ బీసీ సంఘాలు, బీసీ విద్యార్థి సంఘం యువజన సంఘా లతో కలిసి కొత్తపేటలోని టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ శ్రీ వజీర్ ప్రకాష్ గౌడ్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత బీసీ సంక్షేమ సంఘం తీసుకుంటుందని తెలియజేశారు. ఈరోజు నుంచి మధుయాష్కి గౌడ్ కి మద్దతుగా అన్ని బీసీ కుల సంఘాల నాయకులు ఎల్బీనగర్ నియోజకవర్గం లో పనిచేసే మధుయాష్కి గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత బీసీ సంక్షేమ సంఘం తీసుకుంటుందని ముక్తకంఠంతో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, విద్యార్థి మరియు యువజన సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## పైలట్ రోహిత్ రెడ్డి గెలుపు ఖాయం



**యాలాల్ నవంబర్ 23 (మనం న్యూస్):** యాలాల మండల బెన్నూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని బెన్నూర్ సర్పంచ్ పటా న్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిటిసి లక్ష్మప్ప మాజీ ఎంపీటీసీ శర ణు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తు న ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. బీఆర్ఎస్ పా ర్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు రోహిత్ రెడ్డి గా రు చేసిన అభివృద్ధిని మరియు టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే పింఛన్ ను పెంచడం జరుగుతుంది, భూమిలేని నిరుపేదలకు కెసిఆర్ బీమా ఇవ్వ డం జరుగుతుంది. అర్హులు అయిన మహిళలకు నెలకు 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. రైతుబంధు 16,000 రూపాయలకు పెంచడం జరుగుతుంది. గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలా చాలా పథకాలు అమలు చేస్తారు బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని వివరిస్తూ ప్రజలను రోహిత్ రెడ్డి గారికి కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వ హించడం జరిగింది.

## జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**యాలాల్ నవంబర్ 23 (మనం న్యూస్) :** యాలాల్ మండల్ సంగం కుర్దు హాజీపూర్ కిష్టాపూర్ గోరెపల్లి దేవ నూర్ పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని అవినీతి పాలన అంతం కోసం బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత పాలకుల మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు, 500 గ్యాస్ సిలిండర్, 15వేల రూపాయలు రైతులకు, 10,000 వ్యవసాయ కూలీలకు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లను ఇల్లు లేని వారికి ప్రభుత్వ స్థలం, ఐదు లక్షల రూపాయలు ఇప్పిస్తామని, గ్రామాలకు తిరుగుతూ వివరించారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పి ఎస్ సి సి చైర్మన్ సురేందర్ రెడ్డి డాక్టర్ సంపత్ రాకేష్ మహారాజ్ మండల ప్రెసిడెంట్ నర్సిరెడ్డి సంఘం హనుమంతు ముదిరాజ్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప అయ్యంగారి బీమప్ప గోరేపల్లి మల్లప్ప దేవనూరు కాసిం విశ్వనాధ్పూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులే నా బలగం-వారి ఆశీర్వాదమే ఏనుగంత బలం

- నీలిజెండా ఎగురవేయడమే లక్ష్యం గా ప్రజల్లోకి
- స్థానికురాలిగా ప్రజలు అక్కున చేర్చుకుంటారనే ధీమా
- చాపకింద నీరులా ఇద్దరు ధీటైన నాయకుల మధ్య బరిలో
- కోడంగల్ ను ఇప్పటి వరకు ఉన్నత కుటుంబాలే పాలించాయి
- పేదల బ్రతుకులు మారలేదు
- గెలుపు తథ్యం అంటున్న బిఎస్పీ అభ్యర్థి నర్మదా కిష్టప్ప



**కోడంగల్ నవంబర్ 23 (మనం న్యూస్):** కోడంగల్ లో అసెంబ్లీ ఎన్నికల జోరు రోజు రోజుకు మలుపులు తిరుగుతోంది...బరిలో నిలిచిన 13 మంది అభ్యర్థులు ఎవరికి వారుగా తమ రాజకీయ చతురతను చాటుకునేలా వారివారి ప్రయత్నాలు చేస్తున్నారు.... గెలుపే లక్ష్యం గా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.... బహుజన సమాజ్ పార్టీ తరఫున బరిలో నిలిచిన స్థానికురాలు కుర్వ నర్మదా కిష్టప్ప ప్రత్యర్థులకు ధీటుగా ప్రచారం కొనసాగిస్తున్నారు...కోడంగల్ లో బహు జన జెండా (నీలి జండా) ఎగురవేయడమే లక్ష్యం అంటూ తన కార్యాచరణ రూపొందించుకుని ప్రజల్లోకి వెళ్తుంది.... బరిలో నిలిచిన 12 మంది పురుషులు కాగా తానొక్కతే మహిళా కావడం ప్రత్యేకాంశం.ఉన్నత విద్యలభ్యసించిన నర్మ దా కిష్టప్ప మారుమూల గ్రామ నివాసి.. మహిళలు అన్ని రంగాల్లో రాణిం చాలని, అందులో రాజ్యాధికారం సాధించడం కూడా మహిళల హక్కుగా భావి ంచి, రాజకీయ రంగంలో ప్రవేశించినట్లు తాను పేర్కొంటుంది.కోడంగల్లో బహు జన కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. అందులో బిసి ల ఓట్లే అధికంగా ఉన్నా యి. బిసిల ఓట్లు అధికంగా ఉన్నాయనీ, తాను బిసి బిడ్డనీ, ఆడబిడ్డ గా కోడంగల్ ప్రజలు తనను ఆదరిస్తారని, తప్పకుండా తనను గెలోపిస్తారనే నమ్మకంతో ప్రజల్లోకి వెళ్తుంది.. కోడంగల్ నియోజకవర్గ వర్గ బిఎస్పీ నియో జకవర్గ ఇన్చార్జీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె నియోజకవర్గ పరి ధిలోని దాదాపుగా అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ప్రతి గ్రామంలో, బిఎస్పీ కమిటీ లు వేయడం, మండల కమిటీ లు వేయడంతో పాటు బహుజన జెండా ఆవశ్యకతను ప్రజలకు బలంగా వినిపించారు.కోడంగల్ లో బహుజన వాదాన్ని వినిపించిన అనేకమంది లో ఈమె ఒకరిగా నిలిచారు.అతితక్కువ కాల ంలోనే అందరికీ దగ్గరై, బిఎస్పీ బలోపేతానికి కృషిచేశారు.ఎన్నికల కంటే ముం దు ఇంటికి బిఎస్పీ-గడప గడపకు ఆర్ ఎస్పీ నినాదం తో ప్రతిగడపను తాకారు. బిఎస్పీ రాష్ట్ర చీఫ్ డా'ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అండదండలు,కోడంగల్ ప్రజల ఆశీర్వాదాలు తనను గెలుపు దిశగా తీసుకెళ్తున్నాయనీ ధీమా వ్యక్తంచేస్తున్నారు. కోడంగల్లో బహుజన బిడ్డలు అధికంగా ఉన్నారనీ,సహుజన బిడ్డలే తన బలగం అని, బహుజన బిడ్డల ఆశీర్వాదమే తనకు ఏనుగంత బలాన్ని ఇస్తుందనీ, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బహుజన ప్రజలందరూ ఏనుగు గుర్తు పై ఓటు వేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. గ్రామాల్లో బిఎస్పీ నినాదం, ఆర్ ఎస్పీ అభిమానం బలంగా ఉందని తప్పకుండా విజయం సాధి స్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కోడంగల్ లో స్థానికులకే అధికారం దక్కాలనీ, కోడంగల్ లో మహిళా నాయకత్వం పెంపొందాలనీ, మహిళా చేతికి అధికారం అందివ్వాలనీ ఆమె ప్రజలను కోరుతున్నారు.కోడంగల్ ను ఇప్పటి వరకు ఉన్నత కుటుంబాలే పాలించాయనీ, పేదల బ్రతుకులు మారలేదనీ, కేవలం ప్రభు త్వాలు,అధికార రాజకీయ జెండా లు మాత్రమే మారాయనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలకు పాలన పగ్గాలు అందినప్పుడే పేదల బ్రతుకులు మారతాయనీ, పేదల బ్రతుకులు మార్చడానికే తాను బరిలో నిలిచి నట్లు పేర్కొంటున్నారు.తాను బడుగు బలహీన వర్గానికి చెందిన బిడ్డనీ, తనకు పేద ప్రజల బాధలు తెలుసని, పేదరిక నిర్మూలన జరగాలంటే కోడంగల్ లో నీలి రంగు జెండా ఎగరాలనీ అప్పుడే పేదల బ్రతుకుల్లో వెలుగులు నిండుతాయం టున్నారు. తన పోటీ ఉన్న కుంటుంబాల పెత్తనం వర్సెస్ పేదరిక నిర్మూలన గా పేర్కొన్నారు.



# తాండూరు సేవకు కృషి..!

- జమాతే ఇస్లామి హింద్ మద్దతు మరువను
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి



**వికారాబాద్ నవంబరు 23 (మనం ప్రతినిధి ):** తాండూరు నియోజకవర్గ సేవకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మనోహర్ రెడ్డికి జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు సయ్యద్ ముబ్బషీర్ ఆధ్వర్యంలో సభ్యులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సభ్యులు తాండూరులో విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ యువత సమస్యలు, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీలు, వైద్య సమస్యలు, ముస్లింలకు రాజకీయ సాధికారత కల్పించాలని, మరికొన్ని డిమాండ్లను మనో హర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇందుకు మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధి సేవకు కృషి చేస్తానని అన్నారు. జమాతే ఇస్లామి హిందు సభ్యుల డిమాండ్లను నెరవేరుస్తానని అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వారు ఇచ్చే మద్దతు మరవలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, మసూద్, అబ్దుల్ ఖవి, వనపర్తి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజ(పాషా (భాయి), ఎంపీజే జిల్లా అధ్యక్షులు ఫహీం ఖాన్, అబ్దుల్ రహీం, మహమ్మద్ లయాఖ్ అలీ, అతీక్ అహమ్మద్, నజీర్ అహమ్మద్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

